# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపాదకులు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. Nb. 19
స్థాపితం 1930
సంపుటి 67 సంచిక 29
18-7-1986
శుక్రవారం
12 పేజీలు: రూపాయి


# ఎన్టీఆర్ మెడలువంచి పంచాయితీ బిల్లు తారుమారుచేశారు ఎమ్మెల్యేలు!

అన్న అనుకున్నదొకటి — అయ్యిందొకటి: పంచాయతీ మండలాల బిల్లు మొత్తంగా బోల్తాకొట్టింది. ముసాయిదా రూపొందించుకొని అసెంబ్లీ ఆమోదం కోసం నిరీక్షిస్తున్న సమయంలో దానికి ఇట్లా తారుమారు చేయవలసి వస్తుందని ఎన్టీఆర్‌కూడా ఊహించలేదు. కాని తెలుగుదేశం శాసనసభాపార్టీలోని 'విప్లవకారులు' అన్నమెడ వంచింది: బిల్లును తారుమారుచేయించింది.

తనముందు అణకువగా ఉండి గౌరవించే తనపార్టీ ఎమ్మెల్యేలే, తన నిర్ణయాలనిట్లా వ్యతిరేకిస్తారని, ప్రతిఘటిస్తారని ఎన్టీఆర్ ఊహించివుండరు. ఆ ధైర్యంతోనే ఆయన పేరుకు ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమింపజేసి, తన అభిప్రాయాలకనుగుణంగా వారిచేత బిల్లు


మా హైదరాబాదు విలేఖరి


రూపొందింపజేసి, అసెంబ్లీ ఆమోదానికి చిత్తుప్రతిని ప్రింటింగ్‌కూడా చేయించి పెట్టారు. దానిప్రకారం పంచాయితీ వ్యవస్థనుంచి సమితులతోపాటు జిల్లాపరిషత్‌లుకూడా నిష్క్రమిస్తాయి. మండలాధ్యక్షులు ప్లానింగ్‌బోర్డులలో సభ్యులవుతారు. ఎమ్మెల్యేలతో సమానంగా వారికందులో అధికారముంటుంది.

ఈ సమభాగస్వామ్యాన్ని తెలుగుదేశం ఎమ్మెల్యేలు సహించలేకపోయారు; ప్రతిఘటించారు. నిజానికి ప్రభుత్వం చేసే ప్రధాన విధాన నిర్ణయాలలోకూడా తమమాటకు విలువలేకుండా పోతుందన్న అసంతృప్తి తెలుగుదేశం ఎమ్మెల్యేలలో ఎప్పటినుంచో వుంది. ఈసారి మాత్రం వారు దాన్ని మనసులో దాచుకోలేక బాహాటంగా వెళ్ళగక్కడంతో ముఖ్యమంత్రికి వణుకుపుట్టింది. రిక్విజిషన్ సమావేశానికి ఎమ్మెల్యేలు సంతకాలు సేకరిస్తున్నారని తెలియగానే, ఆయన దాన్ని ఏర్పాటు చేసేశారు. కమ్మకాకలో పుస్తున్నప్పుడే సమ్మెటదెబ్బలు పడాలనేది సామెతగదా—కుర్ర ఎమ్మెల్యేలందరూ తిరగబడ్డంతే సందని దబాయించి మాట్లాడేశారు,

ఈ 'విప్లవకారుల'లో ఆనం రామనారాయణరెడ్డికూడా ఉండడం విశేషం. అందరికంటే జోరుగాపోయాడట ఆయన. ముష్టి 30 వేలఓట్లతో ఎన్నికైన మండలాధ్యక్షులను తమతో కూర్చొబెట్టడం అన్యాయమని, జీపు, సిబ్బంది ఎగ్జిక్యూటివ్ అధికారాలు కల్గినవారు దర్పంగా సమావేశానికివస్తే, తాము నడిచిరావలసి వస్తుందని, జనం తమనుమర్చిపోతారని, అందువల్ల ప్లానింగ్‌బోర్డులకు వారిని దూరంగాపెట్టి, జిల్లాపరిషత్‌లు


—కొంప 7 వ పేజీలో


- వట్టి సంతకాలకే బెదరిపోయారు!
- బిల్లు మార్పు జానారెడ్డి గెలుపే!
- ఆనం రాంనారాయణ రెడ్డికూడా అన్నను నిలదీశాడట!
- ప్రణాళికా మండలి అధ్యక్షత నుంచి రెవిన్యూమంత్రి తొలగింపబడతాడా?

# రిజర్వేషన్ల ఉద్యమం వెనుక పెద్దల్లుడి అనుచరులు?

రిజర్వేషన్ల ఉద్యమం మెల్లగా రాజుకుంటూంది. వెనుకబడిన తరగతులకు ప్రభుత్వమిచ్చిన రిజర్వేషన్లు కొనసాగితే తమకు భవిష్యత్తే వుండదన్న భీతి వ్యాపించడంతో, విద్యార్థులలో ఈ ఉద్యమం ప్రాకిపోతూంది. ఇప్పటికే 70, 80 శాతం మార్కులు సాధించినా కాలేజీలలో సీట్లు దొరకడం గగనంగా వుందని, కొత్త విధానం అమలైతే అగ్రవర్ణాల విద్యార్థులు చదువులే చాలించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని వీరు భయపడుతున్నారు.

హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం నగరాలలో కళాశాల ప్రాంగణాలలో ఈ ఉద్యమ తనానాలు ఎక్కువగా వినిస్తున్నాయి. ఇప్పటికే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఎం.కాం. పరీక్షలను బలవంతంగా నిలుపు చేయించారు; బస్సులు తగులబెట్టారు. విజయవాడలో ఊరేగింపులు, ప్రదర్శనలు జరిగాయి. విశాఖపట్నంలో ఏకంగా బంద్‌కే పిలుపునిచ్చివున్నారు. ప్రతినగరంలో, గుజరాత్ తరహా 'నవనంఘర్షణ సమితులు' ఏర్పడుతున్నాయి. వీటి స్థాపకులు, నిర్వాహకులు కూడా విద్యార్థులే!

అంతే రాజకీయవాదులు మాత్రం ఇప్పటివరకు ఈ కొంపిలోకి దిగడానికి సాహసించడంలేదు. దాదాపు అన్ని ప్రతిపక్షాలు ఏవో కొన్ని మినహాయింపులతో రిజర్వేషన్ల నూతన విధానాన్ని విమర్శించినా, పోషించి విద్యార్థులకు చేయూతనందించే స్థితిలో లేవు.

అంతవరకు నిజమేకాని, ఈ ఉద్యమాన్ని పరోక్షంగా తెలుగుదేశం నాయకులే నడిపిస్తున్నారన్న పుకార్లు ప్రబలుతున్నాయి. తెలుగుదేశం నాయకులంటే అందరూకాదు — అన్నగారి అనుగ్రహానికి పాత్రులు కాలేకపోయిన వారు, చిన్నల్లుడి అగ్రహానికి గురై అనామకులుగా వుండిపోయినవారు పరోక్షంగా నిప్పు ఎగదోస్తున్నారంటున్నారు. వీరిలో పెద్దల్లుడు డాక్టర్ వెంకటేశ్వరరావు కూడా వున్నాడని వినికిడి. తనతో సంప్రదించ


—కొంప 7 వ పేజీ



ఖరీదైన మీ ఉపకరణములకు తక్కువ ఖర్చుతో రక్షణ

5.5 కి.వా. (7.5 హా.వ.) వరకు గల త్రి ఫేజ్ మోటార్లకోసం మరియు 1.5 కి.వా. (2 హా.వ.) వరకు గల సింగిల్ ఫేజ్ మోటార్లకోసం. పంపుసెట్లు, ఎయిర్ కండిషనర్లు, రెఫ్రిజిరేటర్ల రక్షణకోసం ఆదర్శవంతమైన ఎన్నిక.




తయారుచేయువారు:
లార్సన్ అండ్ టూబ్రో లిమిటెడ్

అధికృత స్టాకిస్టు:
రామక్రిష్ణయ్య ఇంజనీరింగ్ కం.
న్యూ టాకీస్ ఎదురుగా,
నెల్లూరు-524 001.



చిరకాల మన్నికకు నాణ్యమైన
అపెల్ టి.వి.
మీరూ కొనండి.




APEL TV Andhra Pradesh Govt. Product

- డిస్ట్రిబ్యూటర్లు -

గాయత్రి ఎలక్ట్రానిక్స్

సూపర్ మార్కెట్ దగ్గర
17/129. ట్రంకురోడ్,
నెల్లూరు ఫోన్: 6273

8, జి.వి.ఎస్.ఆర్. కాంప్లెక్స్
పాత స్టెహూ మాన్షన్
మద్రాసు బస్టాండుపద్ద, నెల్లూరు

Anthorised Service Centre for ECtv

స్థాపితం : 1980 ఫోన్ : 6669

**అడ్మిషన్లు జరుగనున్నవి**

ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్ కోర్సులలో

ఉచిత హాస్టలు వసతి కలదు - ఉచిత కంప్యూటరు శిక్షణ

**శ్రీ భవాని I. T. I.** (రిజిస్టర్డు)

(భారత ప్రభుత్వముచే శాశ్వతముగ గుర్తించబడినది)

రంగనాయకులపేట - నెల్లూరు-524 001



సుపీరియర్ క్వాలిటీ **9672-96**

క్రొత్త మొలగొలుకు విత్తనం

తుంగ్రోవైరస్ రాదు. - గింజ రాలదు మెదవిరుపు లేదు. - తెల్ల తెగులు రాదు... అన్నిరకముల ప్రకృతి వైపరీత్యములను తట్టుకొని అధిక దిగుబడినిచ్చురకము. విత్తనం బస్తాలలో కట్టి రెడీగావున్నది.

కొండా జనార్దనరెడ్డి

మాజీ గ్రామ మునసబు - దామరమడుగు.



# గ్రోమోర్ 28-28-0తో బంగారు పంటలు పండించండి

## దుక్కిలో వేయడానికి పైరుమీద మొదటి చల్లికకూ, అత్యంత ఉత్తమమయిన రసాయన ఎరువు.

రసాయన ఎరువు అనేది పైర్లకు పోషక ఆహారాన్ని ఇవ్వాలి. పైర్లకు అది అధికంగా వినియోగపడాలికూడా. నత్రజని, భాస్వరమూ 1:1 వంటి అతి శ్రేష్ఠమయిన నిష్పత్తిలో, అంటే సరిసమాన ప్రమాణాలలో మీకు లభించేది ఒక్క గ్రోమోర్‌లోనే. వరి సేద్యంలో దుక్కిలో వేసుకోడానికీ, పైరుమీద మొదటి చల్లికకూ గ్రోమోర్ అసాధారణ ప్రతిభగల ఎరువు మిరపకూ, ప్రత్తికీకూడా గ్రోమోర్ నుంచి ఎంతో ఎక్కువ మేలు ఉంది.

ఫలసాయం మరింత ఎక్కువ రాబట్టడానికి -గ్రోమోర్

### గ్రోమోర్ 28-28-0లో నత్రజని

నత్రజని రెండు రూపాలలో, 'అమైడ్' గా 68 శాతము, 'అమోనికల్' గా మిగతా 32 శాతమూ ఉంటుంది. అమోనియంఫాస్ఫేట్ గుళికలలో 'అమైడ్' నత్రజని అతి భద్రంగా పొదగబడి ఉంటుంది కాబట్టి ఏ విధాన కూడా అది నష్టమయే ప్రసక్తి లేదు-కాగా పైరు ఎదుగుతుండగా నత్రజని క్రమక్రమంగా పైరుకు ఎక్కువ కాలంపాటు లభ్యమవుతూ ఉంటుంది. 'అమోనికల్' నత్రజని అట్లాకాక ఎరువు చల్లిన వెనువెంటనే పైరుకు ఉపయోగపడుతుంది. అంటే కొంత నత్రజని వెంటనే దొరికేట్టూ, మరికొంత పైరు పెరిగే దశలో క్రమక్రమంగా ఎక్కువ కాలంపాటు లభ్యమయేట్టు ఉంటుంది. అపురూపమైన ఇటువంటి పొదుపు ఒక్క గ్రోమోర్‌లోనే ఉన్నది.

### గ్రోమోర్ 28-28-0లో ఫాస్ఫేటు

నీటిలో కరిగే శాతం 90 వరకూ ఉంటుంది. నత్రజనితో మిశ్రమం అయి ఉండడంవల్ల, నీటిలో కరిగే స్వభావం ఎక్కువ కాలం ఉంటుంది. పైరుకు భాస్వరం ఎక్కువ కాలం పాటు అందుతూనే వస్తుంటుంది కాబట్టి అది ఎక్కువ దిగుబడికి దోహదం చేస్తుంది.

ఏదయినా, రసాయన ఎరువు కొనేప్పుడు సరుకు నాణ్యతే మీకు ప్రధానం.

నత్రజని, భాస్వరం పోషక పదార్థాల అత్యుత్తమ సమన్వయం మీకు లభించేది ఒక గ్రోమోర్‌లోనే.

బంగారు పంటల విషయంలో ఉపేక్ష ఎన్నడూ తగదు. పద్దెనిమిదేళ్లగా ఆంధ్రదేశమంతటా గ్రోమోర్ రైతులు వాడుతూ వస్తున్న విధంగా, మీరూ, గ్రోమోర్ 28-28-0 వి వాడండి.

coromandel gromor కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాదు -500 003



కె. నాంచారయ్య
గుడ్లవల్లేరు మండలం
కృష్ణా జిల్లా-521 356
బంగారు పంట
ఎకరాకు 3000 కిలోల ధాన్యం




ఎ. ఆర్. రామబ్రహ్మం
గుడివాడ మండలం
కృష్ణా జిల్లా
బంగారు పంట
ఎకరాకు 1,800 కిలోల ప్రత్తి



కవ్వి అప్పారావు
నాతవరం తాలూకా
విశాఖపట్నం జిల్లా
బంగారు పంట
ఎకరాకు 50 టన్నుల చెరకు





**గ్రోమోర్ 28-28-0**

**చేనుకు చేవ, రైతుకు రొక్కం -గ్రోమోర్**

OBM 9693 TG


# పాత బ్రిడ్జికి మంత్రిగారి కొత్తవార్త

జిల్లాలో బకింగ్ హాం కాలువమీద, కొత్తగా రెండుకోట్ల పెద్ద బ్రిడ్జిని మంజూరైనాయని దుగరాజపట్నం, మైపాడు ఆ స్థలాలని రెవిన్యూమంత్రి శ్రీ నల్లప రెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. తాజావార్తగా పంపారాయన ఈవిషయం.

మైపాడులో వంతెన నిర్మాణం మొదలు పెట్టి నాలుగైదు నెలలపైనే అయిందని, నగంపనికూడా పూర్తయిందని మంత్రి గారికి తెలియదేమో! శంకుస్థాపనకు ఆయన్ను పిలువలేపోతిరి, ఎట్లా తెలుస్తుంది పాపం!

## కళామందిర్ పోటీలు

నెల్లూరులో కొత్తగా ఏర్పడిన సాంస్కృతికసంస్థ 'కళామందిర్' ఆగస్టు నెలలో కళాకారులకు పోటీలు నిర్వహిస్తుందట. భరతనాట్యం, కూచిపూడి,

## నెల్లూరు సంగతులు

జానపదనృత్యాలు, సినిమా పాటల పోటీలు జరుగుతాయి. ఆసక్తి కలిగినవారు-శ్రీ టి. దాశరథి, అధ్యక్షుడు, సరస్వతి సమాజం, మూలపేట, నెల్లూరుకువ్రాసి, వివరాలు తెప్పించుకోవచ్చు.

## రామలీల పరిశ్రమ ప్రగతి

నెల్లూరులో మొట్టమొదటి రెడీమేడ్ దుస్తులతయారీ కేంద్రం - రామలీల ఎంటర్‌ప్రైజెస్. ఈ పరిశ్రమలో దాదాపు వందమందికిపైగా కుట్టుపనివారు పని చేస్తున్నారట. వీరికి సంవత్సరం ఎ. పి. స్టేట్ టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా స్కూలుపిల్లలకు యూనిఫారాలుకుట్టే ఆర్డరు లభించిందట. సాధారణంగా మహిళామండలులు ఒక యూనిఫారం కుట్టేందుకు మీటరుగుడ్డకు పైగా వాడుతారని, కాని తాము మాత్రం అందులో సగంగుడ్డతోనే యూనిఫారం పూర్తిచేస్తున్నామని, పరిశ్రమ యజమాని, మాజీ ఏ ఆర్. టాకీస్ ప్రిన్సిపల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి కుమారుడు, ఆర్. సుధాకరరెడ్డి చెప్పారు. త్వరలో తమ పరిశ్రమ తరఫున పేద స్త్రీలు, వితంతువులకు ఉచిత కుట్టుశిక్షణా కేంద్రం ప్రారంభిస్తున్నామని కూడా చెప్పారాయన.

## ఇళ్ళస్థలాలు కావాలి

నెల్లూరులో తమకు ఇళ్ళస్థలాలు మంజూరు చేయకుంటే, ఉద్యమం ప్రారంభించి జైళ్ళకుపోతామని 'నె. జి. వె. త. సమాఖ్య' హెచ్చరిస్తూంది. వీరి సభ్యులు ఏడేళ్ళనుంచి ఇళ్ళస్థలాలకోసం అధికారుల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నారట. వీరందరూ ఈమధ్య శ్రీ బి. ముక్కంటిరాజు అధ్యక్షతన సమావేశమై, ఈ హెచ్చరిక చేశారు.

## వేణుగోపాలస్వామి కాలేజి ఎన్నికలు

మూలపేటలోని వేణుగోపాలస్వామి డిగ్రీ కాలేజి విద్యార్థి సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి. గెలిచినవారందరూ

—తరువ 10వ పేజీలో

# పంచాయితీబిల్లు

(మొదటి పేజీ తరువు)

కొనసాగించడమా, లేకుంటే డివిజన్ స్థాయిలో కరిషత్ లు ఏర్పరచడమా తేయాలని ఆల్లగడ్డివాదించారట. మరొక ఏతెరిమిదిమంది ఎమ్మెల్యేలుకూడా ఇదే ధోరణితో మాట్లాడారట.

ఒక్కరైన ఐదిపిల్లల్లాంటి తన పార్టీ ఎమ్మెల్యేలు తనముందే తన నిర్ణయాలను తీసి ప్రక్కన పారేస్తుంటే పాపం ఎన్. టి. ఆర్. కు దిక్కుతోచలేదట. ధిక్కారముపైరబోక కొర్ర్దిసేపు మౌనంగా, గంభీరంగావుండి, తర్వాత సరే మీ ఇష్టం అని లేచిపోయారట.

సందట్లో సమారాధనగా రామనారాయణరెడ్డి రెవిన్యూమంత్రిపైనా ధ్వజమెత్తారట; స్వంతజిల్లా మంత్రులకు ప్లానింగ్‌బోర్డుల కర్యక్రత్వహించే అధికారం లేదని చెప్పినప్పుడు ఈయనకు మాత్రం మినహాయింపేమిటని గద్దించారట. ఎన్టీఆర్ అది తప్పేనని ఒప్పుకున్నారట.

సమావేశం పూర్తికాగానే ఎన్టీఆర్ తనఇంట్లో మంత్రివర్గం ఇష్టాగోష్టి సమావేశం ఏర్పాటుచేసి, పంచాయతీ బిల్లు మార్చిపారేద్దామని చెప్పారు. అందుకనుగుణంగా రేపు (19 తేది) క్యాబినెట్ సమావేశం జరుగుతుంది.

ఈ బిల్లు మార్పు ఎమ్మెల్యేలకంటే, మంత్రి జానారెడ్డికి గెలుపుగా భావిస్తున్నారు పరిశీలకులు. మంత్రివర్గ ఉపసంఘంలో బిల్లుముసాయిదా చర్చకు వచ్చినప్పుడే ఆయన దాన్ని వ్యతిరేకించారట. కానీ ఎవరూ విన్పించుకోలేదు. ఇప్పుడు తానను కున్నది నెరవేరింది. శ్రీనివాసులురెడ్డికి నెల్లూరు జిల్లా ప్లానింగ్‌బోర్డు అధ్యక్షతకు అవకాశం కల్పించడంపైకూడా జానారెడ్డిమొదట్లోనే అభ్యంతరం చెప్పారట. ఆ నాశ్యకు ఆ కోరికా తీరబోతూంది.

యువ ఎమ్మెల్యేలందరూ తమ వాగ్ధాటితో ముఖ్యమంత్రిని అదరగొట్టడం, ఆ లామంది మంత్రులకుకూడా చిన్నతనమైంద౦టున్నారు.

మెత్తానికి తమ మాట చెల్లుబాటు కావడం తెలుగుదేశం యువఎమ్మెల్యేలకు అపరిమిత సంతసం కల్గిస్తూంది. మేరు పర్వతంవంటి ముఖ్యమంత్రి పట్టి నంత కాలకే విత్తరపె పతం, పిల్లిలా తమకు లొంగిరావడం వీరికి విస్మయంతోపాటు, విజయగర్వం కల్గిస్తూంది. ఎన్టీఆర్‌ది మేకపోతు గాంభీర్యమేనని తమకు తెలిసివుంటే ఈపాటికెప్పుడో ఈ ఆస్త్రాలు సంధించివుండేవారమని ఒక ఎమ్మెల్యే అన్నాడు. ★

## రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువు)

కుండా, మాట మాత్రం చెప్పకుండా, ఇంతటి ప్రాముఖ్యం కల్గిన విధాన నిర్ణయాలు తీసుకున్నందుకు, ఒక్కసారి గట్టిపాఠం నేర్పడం అవసరమన్నది వీరి ఆలోచన అట.

జానారెడ్డి, రామచంద్రారెడ్డి వంటి కొందరు మంత్రులుకూడా రహస్యంగా ఉద్యమంలో తామనుసరించవలసిన వ్యూహాలను గురించి చర్చించు కుంటున్నట్లు తెలుస్తూంది.

ఇదిట్లావుంటే, ప్రభుత్వం మాత్రం ఇప్పుడు చెలరేగుతున్న ఉద్యమాన్ని నిటతంగా అణచివేయగలమన్న విశ్వాసంతోవుంది ఏ రాజకీయపార్టీకూడా జయటపని మద్దతు ప్రకటించలేదని, విద్యార్థులలోకూడా ప్రస్తుతమున్న చీలికలవల్ల సంఘటిత పోరాటం అసంభవమని వీరు నమ్ముతున్నారు. రాజకీయంగా తమ యుక్తిని సంఘాలద్వారా, పోలీసు బలప్రయోగంద్వారా ఉద్యమాన్ని అవలీలగా ఎదుర్కొగలమన్నది వీరి దృఢసంకల్పం. ★

## జిల్లావార్తలు

(5వ పేజీ తరువు)

లయం ఎదుట పికెటింగ్ కూడ జరపారు.

ఈ పథకం నిర్మాణం 1983 లో మొదలై, ఇటీవల పూర్తయిందట. అయితే అది సక్రమంగా పనిచేయనందువలన నీటిసరఫరా జరగక ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారట. పికెటింగ్ జరిపిన వారు వీరు- తాలూకా అధ్యక్షుడు శ్రీ కంచి సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీ చిట్టమూరి వేమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ చెరుకూరు రమణయ్యనాయుడు, టి. జె. సై. ఎం. అధ్యక్షుడు నరసింహారెడ్డి, వీరితోపాటు 100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. పోలీసులు అందరినీ అరెస్టు చేశారు.

### కోట టీచర్లకు అప్పులు

కోట పంచాయతీ సమితిలోని 155 మంది టీచర్లకు టీచర్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నుంచి మూడు లక్షల రూపాయలు స్వల్పకాలవాయిదా రుణాలుగా ఇచ్చారు. ఈ రుణాలను మంజూరు చేసినందుకు సెంట్రల్‌బ్యాంకు మేనేజరు శ్రీ ఆదంరెడ్డిని, కోట బ్రాంచి మేనేజరు శ్రీ నరసింహరాజును అభినందిస్తున్నారు సొసైటీ అధ్యక్షుడు శ్రీ భోగేశ్వరం. ★


విడుదలైన ప్రతి కేంద్రంలో

బాక్సాఫీసు రికార్డులు సృష్టిస్తున్న చిత్రం

నెల్లూరు శ్రీనివాస్‌లో

17-7-86 విడుదల

ప్రతిరోజు ఉదయం 9-30 - మధ్యాహ్నం 12-00 గంటల ఆటలుగా మాత్రమే ప్రదర్శింపబడును.



కురిసిందివాన

మీ అభిమాన హాస్యనటుడు ఆంధ్రా దిలీప్ చలం నటించిన చిత్రాలలోని పసందైన పాటలు, కడుపుబ్బ నవ్వించే హాస్య సంభాషణలలో మైమరపించే నృత్యాలతో చక్కని కథారూపంలో మీ అభిమాన తారలంతా నటించిన అపూర్వ చిత్రం. తప్పక చూడండి.

-శ్రీ కృష్ణసాయి ఫిలింస్, నెల్లూరు




మా యింటి దివ్యజ్యోతి - మా ఆత్మబంధువు

పేద ప్రజల జీవనజ్యోతి

ఈనాటి మా అభివృద్ధికి కారకుడు

# కె. వి. ఆర్.

కలవకూరు వెంకటరెడ్డిగారి

## పదకొండవ వర్ధంతి

20-7-1986 తేది ఆదివారము.

కె. వి. ఆర్. గారి సమాధి తోటలో జరుగును.

వారి పవిత్రాత్మకు మా

శ్రద్ధాంజలి సమర్పిస్తున్నాము.

—కె. వి. ఆర్. బ్రదర్స్ & సన్స్

# సినిమాలో మారు వేషాలకు ఎన్టీఆర్ కాస్ట్యూమ్స్ బెస్ట్

షూటింగ్ స్పాట్‌లకు కొన్ని చిన పత్రికలను తీసుకొస్తుంటారు కం పెనీ వాళ్ళు 11వ తేది ఉదయం ప్రసాద్ స్టూడియోలో ఒకచిత్రం షూటింగ్ జరుగుతూంటే, అక్కడికి వచ్చింది ఒక దిన పత్రిక. అందులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ టి. రామారావు వివేకానందునిలా ఉడుపులు ధరించి ఉన్న ఫోటో చూసి ఒక సుప్రసిద్ధ హీరో "ఈ డ్రెస్సు ఏదో తమాషాగా ఉంది! ఈ చిత్రంలో నేను మారువేషంలో వచ్చేసీనుకు ఇలాంటి దుస్తులు తయారుచేసి ఉంచండి రామారావుని నేను ఎద్దేవాచేసినందుకు ప్రజలు విరగబడి నవ్వి ఎంతైనా మెచ్చుకుంటారు!" అన్నారు.

అక్కడేవున్న డైరెక్టరు "మరి రేపు మన ముఖ్యమంత్రిగారు యోగి వేమన రూ పం లో వచ్చారనుకోండి. మీరూ అలాంటిడ్రెస్సే కావాలని అడుగుతారా" అన్నాడు నవ్వుతూ.

"అడిగితే మీకు కాస్ట్యూమ్స్ ఖర్చు చాలా తగ్గుతుందిగా?" అన్నారు హీరో. దాంతో అక్కడున్న హీరోయినుఅందరూ గొల్లున నవ్వుకున్నారు.

రామారావుగారి వేష భాషలగురించి మాట్లాడుకుని నవ్వుకోవడం ఇటీవల

మా మద్రాసు
సినీ ప్రతినిధి

కొన్ని షూటింగ్‌లలో పరిపాటి అయిపోయింది.

ఎవ్వరేవిధంగా అనుకుని నవ్వుకున్నా విరంకుశుడు ఏమాత్రం పట్టించుకోడన్నది అందరూ ఎరిగిన సత్యమే!

ఒక సినిమానటుడు ముఖ్యమంత్రి అయ్యాక ఇలాంటి విడ్డూరాలు జరగడంలో ఆతిశయోక్తి ఏమీలేదు

కాని, ఇలాంటి వేషాలవల్ల ప్రజలలో తన ఇంతస్తు పెరుగుతుందా లేక దిగజారిపోతుందా అనేవిషయం గురించి ఆలోచించుకోవాలాయన.

పరిధి ఆలోచించుకొని చేస్తే తప్పటడుగులు తప్పుతాయికదా?

ఇలా తరచు వేషాలు వేయడంవల్ల తమ కరువులు కొడుకున్నట్లో, లేక తమ ప్రవృత్తిని కించపరుస్తున్నట్లోనని రేపు ఏ పగటివేషగాళ్లో రిట్ పిటిషన్ వేసినా ఆశ్చర్యమేమీలేదు.

## యాభై వేలు గల్లంతు!

హీరో కృష్ణ సంస్థ పద్మాలయా ఫిలిమ్స్ కార్యాలయంలో జూన్ 9వ యాభైవేల రూపాయలు అదృశ్యమయ్యాయి. ఔట్‌డోర్ షూటింగ్ ఖర్చుల నిమిత్తం బ్యాంక్ నుంచి లక్ష రూపాయలు విత్‌డ్రా చేసి తీసుకొచ్చి, యాభైవేలను లొకేషన్‌కు పంపించి, మిగతా యాభైవేలను అలమారులో ఉంచి తాళంవేశారట. ఆ తర్వాత ఆ డబ్బు మాయమైందట. వెంటనే పోలీస్ రిపోర్ట్ ఇవ్వడం జరిగిందట. దర్యాప్తు జరుగుతోంది.

# తండ్రీ కొడుకులతో ఒకేతార డ్యూయెట్లు

ఇటీవల హిందీ నటి డింపిల్ కపాడియాను తన చిత్రంలో నటించమని ఒక నిర్మాత అడిగారు. కథను ఆమెకు వినిపించారు. చాలా చక్కనిపాత్రే, పారితో

సినిమావార్తలు

షికం ఎంత ఎక్కువ అడిగినా ఇస్తానన్నారు.

"చాలాచక్కనికథ మహిళలం పాను భూతి చూరగొనేపాత్రనాది. నాకు మంచి పేరొచ్చి తీరుతుంది. మీది పెద్ద సంస్థ, మీ డైరెక్టర్‌కూడా పేరుమోసిన వ్యక్తే. అయినా, ఈ చిత్రంలో నటించలేను. క్షమించాలి," అంది డింపిల్.

నిర్మాత నిర్ఘాంతపోయారు. "కారణమేమిటో తెలుసుకోవచ్చా?" అనిఅడిగారు

"మీ చిత్రంలో ధర్మేంద్రగారు హీరో, ఆయన కొడుకు సన్నీడియోల్, నేనూ ప్రేమించుకున్నాం, అలాంటప్పుడు ధర్మేంద్రగారి పక్కన ప్రియురాలిగా ఎలానటించగలను?" అంది.

అప్పుడానిర్మాత కళ్ళెదుట డింపిల్ ఒక సినిమానటిగాకాక, ఆదర్శవంతమైన భారతనారిగా కనిపించిందట. "మీరు చెప్పిన పాయింట్ కరెక్టే!" అంటూ ఇంకోనటిని బుక్‌చేసుకున్నారు.

ఇప్పుడీవిషయం ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే, విజయనిర్మల దర్శకత్వంలో కీర్తి అనే తార "పరశురాముడు" వగైరా నాలుగైదు చిత్రాలలో విజయనిర్మల భర్త, హీరో కృష్ణ పక్కన నటిస్తోంది. "పగసాధిస్తా" చిత్రంలో ఆమె కొడుకు నరేష్ పక్కన నటిస్తోంది. తండ్రీ కొడుకులిద్దరితోనూ డ్యూయెట్లు, ఆలింగనాలు, రొమాన్సులు.... ఇవన్నీ విజయనిర్మల దర్శకత్వంలోనే!

పాపము శమించుగాక!

—కొరవ 11వ పేజీలో



'పరశురాముడు'లో కృష్ణ, కీర్తి

# తెలుగు తారలలోనూ ఎయిడ్స్ భయం!

"ఇదే ఏ టి బాబోయ్, ఒక చీరను వాష్ చేయడానికి వదిరూపాయలా?" అని నెత్తిబాదుకున్నారు ఒకనిర్మాత ఇటీవల. ఆయన చిత్రంలోని హీరోయిన్ షూటింగ్ అయిపోయిన కాస్ట్యూమ్స్‌తోనే ఇంటికి వెళ్ళిపోయి మర్నాడు ఆ కాస్ట్యూమ్స్‌తోనేవస్తూ వాషింగ్ చార్జీ వసూలు చేస్తూండట "ఆ వాషింగేదో నేనేచేయిస్తానమ్మా. దయచేసి కాస్ట్యూమ్స్‌ను ఇక్కడే వదలివెళ్ళు?" అని ఆ ఆ నిర్మాత ఎంతగా కోరినా ఆమె వినక "ఇక్కడే వదిలేసి వెళ్ళాననుకోండి. నా షూటింగ్ లేనప్పుడు మీరదేచీరను ఏ ఎక్‌స్ట్రానటిచేతనో ధరింపచేస్తారు. ఆ తర్వాత మళ్ళీ నేను ధరించననుకోండి. ఎయిడ్స్‌లాంటి అంటువ్యాధి నాకు సోకితే నానంగతేంకాను?" అన్నదట.

మొత్తంమీద ఎయిడ్స్‌వ్యాధికి ఇచ్చిన ప్రచారం మూలంగా చాలామంది భయపడిపోతున్నారు.

ఎయిడ్స్‌పై పరిశోధనలు ఇటుపైన జరుగుతాయని మద్రాసులోని అపోలో హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ ప్రతాపరెడ్డి తెలియచేశారు. ఈ పరిశోధనలనిమిత్తం నిధిసేకరణకు సుప్రసిద్ధ హాలీవుడ్‌తార ఎలిజబెత్ టేలర్ నాయకత్వంలో ఒకబృందం అక్టోబరునెలలో మనదేశంలో పర్యటించనున్నది.

ప్రముఖ హాలీవుడ్ సినీనటుడు రాక్ హడ్సన్ ఎయిడ్స్ వ్యాధితో మృతిచెందాడు ఆతను మృత్యువుతో పోరాడు

—కొరవ 11వ పేజీలో

కనులవిందు

# కర్పూరదీపం

నేడు తెలుగు చిత్రపరిశ్రమలో గుర్తింపు, ప్రజాదరణా వున్న యువ దర్శకులలో రాజాచంద్ర ఒకరు. ఆయన ప్రత్యేకత, అశ్లీలాలకు తావులేకుండా వినోద భరితంగా, విసుగులేకుండా చిత్రాలను రూపొందించడంలో దిట్ట ఆయన ఆయన చిత్రాలన్నీ ఎక్కువగా మంచి కుటుంబ కథతో, కుటుంబ సమేతంగా చూడ

చిత్ర సమీక్ష


తగినవిగా వుండటం విశేషం. అందుకే ఆయన దర్శకత్వంలో చాల చిత్రాలు విజయవంతమైనాయి ఆయన తాజా చిత్రం 'కర్పూరదీపం' కూడా అటువంటిదే!

మానస, కిశోర్‌లు బావామరదళ్ళు. వారిరువురు గాఢంగా ప్రేమించుకుంటారు ఒకరంటే మరొకరికిప్రాణం వారి పెళ్ళి! పెద్దలుకూడా ఒప్పుకొంటారు; కాని, హఠాత్తుగా కిషోర్ తండ్రి మరణించడంతో పెళ్ళి వాయిదా పడుతుంది. కిషోర్ అమెరికావెళ్తాడు. తరాంత మానసకు మోహన్‌తో పరిచయమౌతుంది.

—కొరవ 11 పేజీలో


**V. R. TRADE LINKS**
Buildings. House Plots. Lands, Consultant
**Real Estate Commission Agent**
V. Rama Rao, 16-448 A. T. Agraharam;
Trunk Road. NELLORE. Phone- 6830
వి. ఆర్. ట్రేడ్ లింక్స్
ఇండ్లు, స్థలములు, మెట్ట, మాగాణి భూములు కొనదలచిన-అమ్మదలచిన మాతో సంప్రదించండి.

**నిర్మల డీలక్స్ వక్కపొడి**
1-7-86 నుండి 1 కేజి. కొన్నవారు ఒక పెద్ద స్టెయిన్‌లెస్ స్టీలు గ్లాసును మా షాపులోగాని లేదా మా సేల్స్‌మెన్ దగ్గరగాని అడిగితీసుకోండి
నిర్మల నట్ పౌడర్ మ్యానుఫేక్చరింగ్ కంపెనీ
ట్రంకురోడ్డు - నెల్లూరు

CROWN-TV
Technical superiority that Shows!


SALES & SERVICE
Phone: 5428
STEREO SOUNDS
TRUNK ROAD NELLORE




## ప్రపంచ స్థాయికి చెందిన టెల్కో వారి కొత్త సాంకేతిక విజ్ఞానం సమర్పిస్తోంది
## భారతీయ పరిస్థితులకోసం మార్చబడినదిగాక ప్రత్యేకంగా సృష్టించ బడిన వాహనాన్ని

**టాటా 407 : తేడా అయిన డిజైన్** ఈ వాహనాన్ని డిజైన్ చేసేముందు లారీ సర్వీస్ నడిపేవారిని ప్రశ్నించాం— వారు వాహనంలో కోరుకునేది ఏమిటని? ఆపైన మూలసిద్ధాంతంపై కృషి ప్రారంభించాం. భారతదేశంలో వాహనాలను నడిపే తీరు, ఖాతాదార్ల అవసరాలు, రోడ్ల స్థితిగతులను గురించి కూడా పద్దగల విస్తృతమైన వివరాలన్నింటినీ పునాదిగా చేసుకొని మా కంప్యూటర్‌పై 407 ను డిజైన్ చేశాం.

ఇలాంటివాటిని కూర్చి, కఠినమైన పరీక్షలకు గురిచేశాం. ఆపైన ప్రారంభదశ నుండి మెరిసిపోయే దశవరకు మా కర్మాగారాలలో నిర్మాణాన్ని సాగింతాం. చూడండి, ఇదే అది. మీరు కావాలని కోరుకున్నది టాటా 407. మీ మనసులను పూర్తిగా దోచేది.

**సాటిలేని సెమి సెమి-ఫార్వర్డ్ డిజైన్** మిగిలిన వాహనాలలో మీకు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారంగా ఇంజన్‌ను మామూలుగాగాక ముందుగా అమర్చాం. ఫలితం నిర్వహణ సులభం. మరింత రక్షణతోపాటు నడిపేవారికి హాయి.

**నడపడంలో మరింత హాయి** నడిపేవారి క్యాబిన్‌లో వేడి, చప్పుడు, కంపనం తగ్గేందుకుగాను ఇంజన్ కొద్దిగా వెలుపలగా అమర్చబడింది. ప్రవేశానికి నిడివియైన తలుపులు, లోపల మరింత విశాలం, డ్రైవరుకి వీలుగా అమర్చుకోగల సీట్, నడిపేవారికి అలుపు సొలుపూ తక్కువయ్యేలా అమర్చబడిన కంట్రోల్స్, విస్తృతమైన విండ్‌స్క్రీన్, చుట్టుప్రక్కలంతా అస్పష్టంగా కనిపించేలా డ్రైవర్‌యొక్క కిటికీలు, పైనుంచి కిందవరకూ హాయిగా గాలితగిలేందుకు వీలుగా అమర్చుకోగల స్వెప్ వయిర్ లోవర్స్

**నిర్వహణ సులభం** సెమి సెమి-ఫార్వర్డ్ డిజైన్‌వలన ఇంజన్‌పైగల మూత కారులాగానే తెరుచుకుంటుంది గనుక డ్రైవర్లకు ఇంజన్‌ను సులభంగా, నేరుగా చేరే వీలు. దీనివలన సులభమయ్యే రోజువారీ నిర్వహణ పనులు: 1) ఇంజన్ ఆయిల్ 2) రేడియేటర్‌లో నీళ్ళు 3) విండ్ స్క్రీన్ వాషింగ్ ఫ్లూయిడ్ 4) బ్రేకింగ్ ఫ్లూయిడ్ వీటన్నిటినీ పరిచూసి నింపుకోవడం మరియు ఫ్యాన్‌బెల్ట్ బిగించుకోవడం వంటివి.

**టాటా 407 పనితనం : శక్తి అతి ఎక్కువ, ఫ్యూయల్ ఖర్చు అతి తక్కువ** టెల్కో సంప్రదాయానికి తగినట్టుగా, టాటా 4-సిలిండర్ డైరెక్ట్ ఇంజక్షన్ ఇంజన్ 3200 ఆర్.పి.ఎమ్.లో 55 హెచ్.పి.ని రూపొందించే అత్యధికమైన శక్తి ఐరువుల విస్తృతి వుంది. దీనికి అమర్చబడినవి డ్రై-లైన్ సిలెండర్ లైనర్లు మిగులి తక్కువ ఫ్యూయల్ ఖర్చుతోపాటు ఉన్నతమైన పనితనాన్ని ఇచ్చేందుకుగాను జతకూర్చబడిన ట్రాన్స్‌మిషన్ మరియు ఏక్సిల్ రేషోలు. డబుల్ డిక్లచింగ్ తొలగించేందుకుగాను దృఢమైన 5-స్పీడ్ సింక్రోమెష్ గియర్ బాక్స్ నడపడంలో హాయికోసం హైడ్రాలికల్లీ ఆపరేటెడ్ డయాఫ్రేమ్ క్లచ్ తిప్పేందుకున్న పరిధి తక్కువయినందువలన 407 వాహనాన్ని ఎంతో సులభంగా త్రిప్పివేయవచ్చు. పట్టణాలలోని ఇరుకు సందులలోకూడా.

**టాటా దృఢత్వం : రోడ్డు ఎలావున్నా లోడ్‌ని ఎత్తేందుకు రెడీ**

407 జీవాన్ని, విశ్వసనీయత పెంచే విశిష్టతలు యింకా వున్నాయి. ప్రెస్ట్ స్టీల్ "సి" ఫ్రేమ్‌పై ఫ్లోర్‌డెక్ ఎక్కించబడింది. క్యాబ్ మరియు హుడ్ యొక్క బాడీ మరింత దృఢంగా నిర్మించబడింది. ముందు, వెనుక ఏక్సిల్స్‌పై హైడ్రాలిక్ డబుల్-యాక్టింగ్ షాక్ ఎబ్సార్బర్లతో కూడిన దృఢమైన సెమి-ఎలిప్టికల్ లీఫ్ స్ప్రింగులతో సస్పెన్షన్, ఆ ఫలితంగా రోడ్డు ఎలావున్నా, లోడ్ ఎంతయినా హాయిగానడిచే వీలు.

**ఎక్కువలో ఎక్కువ రక్షణ-డ్రైవర్‌కూ, ప్రజలకు :** రక్షణకూ, నిర్వహణకూ సులభంగా వుండేలా బ్రేకింగ్ సిస్టమ్ డిజైన్ చేయబడింది. ముందు వెనుక డ్యుయో-సెర్వో డ్రమ్ బ్రేక్‌లతోను. వీల్‌పై ఒక హాండ్-బ్రేక్‌తోను కూడి వ్యాక్యూమ్ ఎసిస్టెడ్ టాండెమ్ మాస్టర్ సిలెండర్‌తో హైడ్రాలిక్ పద్ధతిలో ఆపరేట్ చేయబడుతుంది. నడపడాన్ని అందరికి సురక్షితం చేసేందుకుగాను దీనికి ఎసిమెట్రికల్ హెడ్ ల్యాంప్స్ ఉన్నాయి. ఈ విశిష్టతలన్నింటితోపాటు ముందుగల యాంటీ-రోల్ బార్ టాటా 407 వాహనాన్ని సురక్షితమైన వాహనంగా చేస్తుంది

**ఎన్నిక చేసుకునేలా వీల్ బేస్‌లు :** 3100 మిల్లిమీటర్ల స్టాండర్డ్ వీల్-బేస్ మరియు 2750 మి.మీ.ల వీల్‌బేస్ ఈ రెండింటినుంచి మీరు దేన్నయినా ఎంచుకోవచ్చు. "లోడ్ బాడీ" మరియు ఫ్యాక్టరీలోనే నిర్మించబడిన "క్యాబ్"తోసంపూర్ణ స్థితిలో ట్రక్ లభిస్తుంది. బస్‌లు, వ్యాన్‌లకోసం బాడీ వివరణాలు, సీటింగ్ తరహాల పథకాలను మేము సమకూర్చగలం, ఆ ఫలితముగా మీ పనికి, ఆ పని ఏదయినాసరే, ఖచ్చితంగా బాడీ నిర్మించుకోవచ్చు - డెలివరీ వ్యాన్, పిక్-అప్ లేక సైడర్ వ్యాగన్, ఏంబ్యులెన్స్, యుటిలిటి వ్యాన్ లేక మినీబస్, పోలీస్ లేక పోస్టల్ వ్యాన్, క్యాష్ వ్యాన్ లేక అలా మీ సొంతానికి వ్యాన్ అయినా రూపొందించుకొనేందుకు.

**భారతదేశపు విస్తృతమైన సేవ, విడిభాగాల సౌకర్యం.**

**టాటా 407 : 100%స్వదేశపుతయారీ చిరకాలంనిలిచే నిర్మాణం**

వివరాలకు మమ్మల్ని సంప్రదించండి.

## బుకింగ్ జరుగుచున్నది.
## టెల్కో: ప్రావీణ్యతకు మరోపేరు

డీలర్లు : సేల్స్ అండ్ సర్వీస్

# యం. జి. బ్రదర్స్, నెల్లూరు

కర్నూలు రోడ్డు-ఒంగోలు ఫోన్ : 3186  దర్గామిట్ట నెల్లూరు ఫోన్ : 4976, 6413  నాయుడు బిల్డింగ్స్ చిత్తూరు ఫోన్ : 2686

సంపాదకుడు. ముద్రాపకుడు. [illegible]